# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 497 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, శుక్రవారం.24.10.2025 పేజీలు : 6 వెల : రూ.4






నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## కొలికపూడి పై - కేశినేని చేసిన విమర్శల కు - ప్రతి సవాల్ చేసిన కొలికపూడి

అధిష్ఠానం ఎదుట అన్ని తెలుస్తా- కొలికపూడి!



**తిరువూరు ప్రతినిధి:మెహర్ బాబా నివాస్ న్యూస్:అక్టోబర్,24**

– కొలికపూడిపై కేసినేని చేసిన విమర్శలపై ప్రతి సవాల్ తో నిరూపణలతో కోలిక పూడి 2024-అసెంబ్లీ ఎన్నికల్లో తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ టికెట్ శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కి కేటాయించడం కోసం గాను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ 5-కోట్ల రూపాయలు అడుగగా

2024,ఫిబ్రవరి,7-వ తారీఖున 20,00,000/- రూపాయలు,

ఫిబ్రవరి.8-వ తారీఖున 20,00,000/- రూపాయలు

ఫిబ్రవరి.14-వ తేదీన 20,00,000/- రూపాయలు ట్రాన్స్ఫర్ చేసిన వివరాలు వెల్లడించిన కోలికపూడి

పోరంకిలో కేశినేని శివనాథ్ పి.ఏ,మోహన్ వచ్చి తీసుకుపోయిన - 50,00,000/- రూపాయలు,

గొల్లపూడి లో శాసన సభ్యులు వారి స్నేహితులు ఇచ్చిన 3.50 కోట్ల రూపాయలు గురించి రేపు ఆది స్థానం ముందు వివరిస్తాను. **నిజా-నిజాలు మరో సంచికలో**


# S.S. MINI సూపర్ మార్ట్ అమ్మబడును

అడ్రస్ : న్యూ ఆరోగ్య హాస్పిటల్ ప్రక్కన, జమ్మిబండ రోడ్, ఖమ్మం.

Contact : 8522822750, 9000005078


## వెర్పుల. సంగమ్మ ను పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ది:- 23/10/2025 గురువారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురం కి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వెర్పుల. వీరయ్య గారి తల్లి వెర్పుల. సంగమ్మ అనారోగ్యం తో మాతిస్థిమిత్తం కోల్పోయి మంచానా పడ్డారు.అట్టి విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ గారి దృష్టికి రాగా ఎదులాపురం లోని వారి స్వగృహానికి వెళ్లి అర క్వింటా బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందించి వారిని వారి కుటుంబాన్నీ పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. వెంకన్న, కళ్ళెం. శేష్ రెడ్డి, భద్ర చారీ తదితరులు పాల్గొన్నారు.






# దేశ ఆరోగ్యరంగం తీవ్రమైన సంక్షోభం!

## రోగులపై మోసపూరిత ఆపరేషన్లు, ఆర్థిక దోపిడీ - సమాజం జాగ్రత్తగా ఉండాలి!

## చుంచు కుమార్ అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్

**నివాస్ న్యూస్ ఢిల్లీ ప్రతినిధి అక్టోబర్ 23:**

భారతదేశంలో ఆరోగ్యరంగం ఇప్పుడు ఒక తీవ్రమైన మలుపులో ఉంది. పార్లమెంటరీ కమిటీ మరియు పలు పరిశోధనా నివేదికలు సూచిస్తున్న విధంగా, దేశంలో జరుగుతున్న శస్త్రచికిత్సలలో దాదాపు 44% ఆపరేషన్లు నకిలీ, అవసరం లేని లేదా మోసపూరితమైనవి అని తేలింది.

నివేదికలోని ముఖ్యమైన వివరాలు:

55% గుండె ఆపరేషన్లు అవసరం లేకుండా జరుగుతున్నాయి.

48% గర్భాశయం తొలగింపు శస్త్రచికిత్సలు (Hysterectomy) అనవసరం.

47% క్యాన్సర్ ఆపరేషన్లు, 48% మోకాలి మార్పిడి, 45% సిజేరియన్ డెలివరీలు కూడా మోసపూరితమైనవిగా తేలాయి.

(మూలం: BMJ Global Health)



లాభాల కోసం ప్రాణాలతో ఆడుకుంటున్న ఆసుపత్రులు

ప్రముఖ ఆసుపత్రుల్లో సీనియర్ వైద్యులకు నెలకు కోట్ల రూపాయల జీతాలు ఇస్తున్నారు.

కారణం ఏమిటంటే ు ఎవరు ఎక్కువ టెస్టులు, చికిత్సలు, ఆపరేషన్లు చేయిస్తారో, వారికే ఎక్కువ బోనస్‌లు.

ఇది వైద్య వృత్తిని సేవ ధర్మం నుంచి వ్యాపార ధోరణికి మలుస్తోంది.

రోగుల జీవితాలతో ఆట

టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, కొన్ని ఆసుపత్రులు మరణించిన రోగులను కూడా బతికినట్టుగా చూపించి చికిత్స పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నాయి.

ఒక ఘటనలో 14 ఏళ్ల బాలుడిని చనిపోయినా వెంటిలేటర్‌పై నెలరోజులు ఉంచి, తరువాతే మరణం ప్రకటించారు. దర్యాప్తులో ఆసుపత్రి దోషిగా తేలింది.

సమాజానికి సందేశం ు ఆరోగ్యమే మహాభాగ్యం

అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కుమార్ గారు ఈ వార్తపై స్పందిస్తూ చెప్పారు:

“భారతదేశ ఆరోగ్యవ్యవస్థ ఇప్పుడు అత్యవసరమైన మార్పు అవసరమైన దశలో ఉంది. ప్రతి పౌరుడు జాగ్రత్తగా ఉండాలి. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉంది. సరైన సమాచారం తెలుసుకొని మాత్రమే వైద్య నిర్ణయాలు తీసుకోవాలి.”

ప్రతి పౌరుడు పాటించాల్సిన నియమాలు:

1. వైద్య చికిత్సకు ముందు రెండో అభిప్రాయం (Second Opinion) తప్పనిసరిగా తీసుకోవాలి.
2. అవసరం లేని టెస్టులు, ఆపరేషన్లపై ప్రశ్నలు అడగాలి.
3. ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వాసం పెంచాలి, అవినీతి నిరోధానికి సహకరించాలి.
4. ఆరోగ్య అవగాహన కార్యక్రమాలలో పాల్గొనాలి.
5. సమాజం మొత్తంగా స్వచ్ఛత, ఆహారం, వ్యాయామం, నైతిక వైద్య ప్రవర్తనపై దృష్టి పెట్టాలి.

భారత ఆరోగ్యరంగం ఒక పెద్ద మార్పు కోరుకుంటోంది.

వైద్య సేవా రంగం తిరిగి తన అసలైన ధ్యేయమైన “రోగికి సేవ ు జీవన రక్షణ” దిశగా పయనించాలి.

ప్రతి పౌరుడు తన ఆరోగ్యంపై అవగాహన పెంచుకుంటేనే దేశం నిజమైన ఆరోగ్య భారత్గా మారుతుంది.







# రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని
జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు
నియోజక వర్గాల వారీగా ఆర్ సి
ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


## జనగామ జిల్లాలో దొంగ బాబాల హల్‌చల్



**జనగాం జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

స్టేషన్ ఘనపూర్ ప్రాంతంలో శాంతి పూజల పేరిట, వింత పౌడర్ మొహంపై చల్లి నగదు ఎత్తుకెళ్లే ప్రయత్నం చేసిన నలుగురు దొంగ బాబాలు కారులో పారిపోతుండగా పట్టుకుని, పోలీసులకు అప్పగించిన స్థానికులు.

## తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్, వెస్ట్‌సైడ్ భోగారంను ఈరోజు శ్రీ మిక్కిలినేని మనూ చౌదరి, ఐ.ఏ.ఎస్. సందర్శించారు.





నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా నాగారం అక్టోబర్ 23 తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్, వెస్ట్‌సైడ్ భోగారంను ఈరోజు శ్రీ మిక్కిలినేని మనూ చౌదరి, ఐ.ఏ.ఎస్. సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులతో మమేకమై వారి విద్యా ప్రగతి, శిక్షణా కార్యక్రమాలు, భవిష్యత్ లక్ష్యాలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులు క్రమశిక్షణ, కృషి, ధైర్యంతో చదువుకుని సమాజంలో మార్పు తేవగల శక్తిగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ, నాగారం మున్సిపల్ కమిషనర్, ప్రిన్సిపాల్ మరియు బోధన సిబ్బంది పాల్గొన్నారు.

సంస్థ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. చివరగా, విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, సమాన విద్యా అవకాశాలు అందించడంలో ప్రభుత్వ సంకల్పాన్ని శ్రీ మిక్కిలినేని మనూ చౌదరి పునరుద్ఘాటించారు.

## తిరువూరు నియోజకవర్గ-కుట్టిల స్వలాభ-రాజకీయ పోరు- నియోజవర్గ ప్రజలారా ఈ నాయకులను-నమ్మొద్దు

### ఈ నాయకుల స్వలాభాల కోసమే ఈ పోరులు-ఈ ఆరోపణలు!
### మరల నెల రోజుల్లో అధిష్టానం పిలుపులు బొజ్జగింపులు-చెట్ట పట్టాలు వేసుకుని ఉంటారు!
### తరువాత మనమే విరోధం అయిపోతాం-ఈ నాయకులను నమ్మొద్దు!

**తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా నివాస్ న్యూస్:అక్టోబర్,24**

నియోజకవర్గంలో-రేషన్ మాఫియా-ఇసుక మాఫియా-మట్టి మాఫియాలపై!

ఒక ప్రతిపక్ష-ప్రజాపక్ష నేతగా- సామాజిక కార్యకర్తగా-ఏనాడో ఎదిరించా!

ఒక డెమోక్రసీ ప్రతినిధిగా జర్నలిస్టుగా పత్రికలో ప్రసూరించ!

తిరువూరులో పాత నేరస్తులను మరల గంజాయి ఊబిలోకి దింపి వ్యాపారాలు చేపిస్తున్న!

పాత నేరస్తుల తల్లిదండ్రుల ఆవేదనతో!అధికారుల గుట్టును పై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లా!

ఎదుటివారు చేస్తే వ్యభిచారం మనం చేస్తే వ్యాపారం అన్నట్లుగా నియోజకవర్గ నాయకుల తీరు!

రేషన్ మాఫియా మట్టి మాఫియా ఇసుక మాఫియా విషయాలను గత ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు!

నేటి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి షా వారి దృష్టిలో పెట్టిన స్పందించని అధికారులు!

ఆంధ్ర నుండి తెలంగాణకు అక్రమ ఇసుక తరలింపు పై ఏనాడో పత్రికలో ప్రచురించా!

తిరువూరు నియోజవర్గ పరిధిలో అక్రమ మట్టి మాఫియాలపై నిన్న మొన్న కూడా అధికారులు దృష్టికి తీసుకువెళ్లా!

స్పందించని రెవెన్యూ పోలీస్ అధికారులు!

ఈ మంచి కూటమి ప్రభుత్వానికి మచ్చ తేవాలని చూస్తున్నా కొందరు నాయకులు!

దొంగలపడి 6,నెలలకి కుక్కలు మొరిగినట్లుగా ఉంది శాసనసభ్యుల మాటల తీరు!

నియోజకవర్గ శాసనసభ్యులుగా శాసించే నాయకులుగా మీరు నీతి నిజాయితీగా ఉంటే!

ఈ అక్రమాలు ఎందుకు జరుగుతాయి? శాసనసభ్యులు వారు సమాధానం చెప్పాలి!



ఒక జర్నలిస్టుగా-అవినీతిని అక్రమాలను వెలుకి తీస్తూ అణచివేస్తుంటే!

మాలాంటి నిజాయితీగల జర్నలిస్టులకు మీరు ఎందుకు సపోర్ట్ చేయరు శాసనసభ్యులు సమాధానం చెప్పగలరా?

ఇకనైనా దయచేసి అవినీతిని అక్రమాలను ఎదిరించే నిజమైన జర్నలిజాన్ని-నిజమైన జర్నలిస్టులకు సహకరించండి!

ప్రతిపక్ష - ప్రజాపక్ష నేత - జర్నలిస్ట్ - మెహర్ బాబా

## పాల్వంచ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహణ





**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

పాల్వంచ, అక్టోబర్ 23న పాల్వంచ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక గిరిజన సంక్షేమ ఉద్యోగుల సంఘం భవనంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షుడు గుంట్రూ వేణు, సెక్రటరీ కుమ్మరి రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాల్వంచ ప్రింటర్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో చేరిన కొత్త సభ్యులకు పాల్వంచ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు, దిశ దినపత్రిక విలేకరి జవ్వాజి మధు చేతుల మీదుగా కొత్త సభ్యులకు సభ్యత్వ ధృవపత్రాలు అందజేశారు. అనంతరం కొత్త సభ్యులను సంఘంలోకి సాదరంగా ఆహ్వానిస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ మీడియా సమాజంలో నాలుగో స్తంభం గా నిలుస్తుంది. అయితే కొందరు దుర్వినియోగం చేస్తున్న వ్యక్తుల కారణంగా నిజాయితీతో పనిచేస్తున్న విలేకరులు అపఖ్యాతి చెందుతున్నారు. అలాంటి వారికి దూరంగా ఉండి మీడియా విశ్వసనీయతను కాపాడాలి అన్నారు.

సెక్రటరీ రమేష్ మాట్లాడుతూ

మనందరం ఒకే వేదికపై ఐక్యంగా ఉండి అన్యాయాలపై ప్రశ్నించే గొంతుకలుగా మారాలి. మీడియా ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే శక్తిగా ఉండాలి అన్నారు.

సభ్యత్వం పొందిన వారు

కొండ్రు శ్రీనివాస్ (మనం దినపత్రిక), మేకల జ్యోతి (వి5 న్యూస్), శివరాం చౌహాన్ (ప్రజాజ్యోతి), జయంత్ (టీవీ 999), జి.అఖిల్ (తెలంగాణ చౌరస్తా), జీవన్ (ఉదయం దినపత్రిక) సభ్యత్వాలు పొందారు. ఈకార్యక్రమంలో మీడియా సంఘ సభ్యులు,గడ్డం నరహరి,వెలదండి దుర్గాప్రసాద్,నునావత్ ప్రసాద్,పార్ధసారథి,జీ .శివకృష్ణ, ఎస్ కే జానీ, చౌహాన్,పి రవికుమార్, సొల్లు పుల్లారావు, వజ్జా వాసు స్థానిక పాత్రికేయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డిసెంబర్ నెల లోపు పి ఆర్ సి ప్రకటించాలి: పి ఆర్ టి యు టి ఎస్

### ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

పి ఆర్ టి యు టి ఎస్ కార్యనిర్వాహక సన్నాక సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూనెం నర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ జిల్లా సన్నాహక సమావేశానికి పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పూలగం దామోదర్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్,మాజీ ఎమ్మెల్సీ డి మోహన్ రెడ్డి మరియు మాజీ రాష్ట్ర అధ్యక్షులు పేర్ని వెంకట రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు....వక్తలు మాట్లాడుతూ... పి ఆర్ సి2 సాధనకై నిత్యం పోరాటం చేస్తున్నామని, డిసెంబర్ నెల లోపు పి ఆర్ సి ప్రకటించాలని లేని పక్షంలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.నరసయ్య,సిహెచ్ ప్రభాకర్ రావు మరియు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## గిరిజన సంక్షేమ శాఖ పి ఈ టి పండిట్స్ ఉపాధ్యాయులను అప్గ్రేడ్ చేయాలి



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

ఐటీడీఏ భద్రాచలం పరిధిలో ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు హిందీ పండిట్స్ మరియు వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను అప్డేట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు జిల్లా సన్న హక సమావేశానికి హాజరైన రాష్ట్ర నాయకులను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లా పరిషత్ పాఠశాలలో పండిట్స్ అప్డేషన్ అయి చాలా రోజులైంది.. కానీ గిరిజన సంక్షేమ శాఖలో పండిట్స్ పిఈటి లను అప్గ్రేడ్ చేయకపోవడం బాధాకరమని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర టీఆర్టీయు అధ్యక్షులు కార్యదర్శి విన్నవించగా ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## రైల్వేకు భూసేకరణ సభ వాయిదా

మేడికొండూరు : నడికుడి- గుంటూరు రైల్వే మార్గంలో భూసేకరణకు రైల్వే శాఖ సిద్ధమైన నేపథ్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆర్‌డిఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రైల్వే భూసేకరణ గ్రామాల బాధితులతో సమావేశం గురువారం నిర్వహించారు. భూములు సేకరించనున్న గ్రామాలైన మందపాడు, విశదల, బండారుపల్లి గ్రామాలకు చెందిన బాధితులు మాట్లాడుతూ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం ఇవ్వాలని అధికారులను కోరారు. అయితే రూ.12 లక్షలు ఇస్తారని ఆర్‌డిఓ బదులిచ్చారు. ఇందుకు రైతులు అభ్యంతరం తెలిపారు.

## మసాలా దినుసుల ప్రాముఖ్యత'పై విద్యార్థుల సృజనాత్మక పోస్టర్ ప్రదర్శన





**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల పాల్వంచలో కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రసాయన శాస్త్ర వారోత్సవాలను విభాగాధిపతి డాక్టర్ జె మాధవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.పద్మ మాట్లాడుతూ, "ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థుల అవగాహనను పెంచడమే కాకుండా వారిలో పరిశోధనా నైపుణ్యాలను కూడా పెంపొందిస్తాయి" అన్నారు. కళాశాల రసాయన శాస్త్ర విభాగపు అధిపతి డా. జె మాధవి మాట్లాడుతూ..విద్యార్థులు మసాలా దినుసుల యొక్క ప్రాముఖ్యత గురించి దాదాపు 30 రకాల మసాల దినుసులను తీసుకొని సృజనాత్మకతతో కూడిన సమాచారాన్ని అందించారని వీటి ద్వారా సమాజంలో ఆరోగ్యానికి సంబంధించిన అవగాహన పెంచగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ టి.అరుణ కుమారి, రమేష్,డాక్టర్ వేముల కామేశ్వరరావు,డాక్టర్ రియాజ్,పర్వీన్, డాక్టర్ ఎన్.శ్రీదేవి, పొట్లపువ్వు శ్రీనివాసరావు,డాక్టర్ శెట్టి స్వరూప రాణి, పారెల్లి శ్రీనివాస్, కోటగిరి రాంబాబు, ఈ. శ్రీనివాస్, భాను, ప్రవీణ్ ,హారిక ,లీల దీపిక భాను ప్రవీణ్ వకుల పవన్, కరీమా, రమేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం నివాస్ న్యూస్ అక్టోబర్ 23**

భద్రాచలం నుంచి చర్ల వెళ్లే దారిలో ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన ఎటపాక, కన్నాయిగూడెం రోడ్డు బాగోలేదని దీక్ష చేస్తుండగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దుమ్ముగూడెం పర్యటన ముగించుకుని వస్తుండగా కన్నయిగూడెం గ్రామస్తులు దీక్ష చేస్తుండగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు ఆంధ్ర సరిహద్దు ప్రాంతం అవడంతో మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. మా రోడ్లో పాడైపోయి చాలా ఇబ్బంది పడుతున్న ఎవరూ పట్టించుకోవటం లేదని తెలియజేయగా ప్రత్యేక చొరవ తీసుకొని మరమ్మత్తు పనులను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రత్యేక దృష్టి సాధించి మరమత్తు పనులు చేసే విధంగా అధికారులను ఆదేశించారు. వెంటనే స్పందించిన అధికారులు పనులను ప్రారంభించారు. అట్టి పనులను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దగ్గర ఉండి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు ప్రోగ్రామ్ ఇన్చార్జి MD నవాబ్



## 9 మంది గంజాయి విక్రేతలు అరెస్టు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పొన్నూరు: పట్టణానికి సమీపంలో పిబిఎన్ కాలేజీ సమీపంలో డొంక రోడ్డులో గుబురు చెట్ల మధ్య గంజాయి విక్రయిస్తున్న, సేవిస్తున్న ముఠాపై పోలీసులు గురువారం దాడి చేశారు. మొత్తం 12 మందిని పోలీసులు గుర్తించగా వీరిలో ముగ్గురు పరారయ్యారు. 9 మందిని పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి కిలోకుపైగా సరుకును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ వారిని విచారణ చేయగా బాపట్ల మండలం వెదుళ్లపల్లి గ్రామానికి చెందిన ప్రసన్నకుమారి గంజాయి విక్రయిస్తున్నట్లు ప్రధాన నిందితుడు మర్రిసాయి మణికంఠరెడ్డి తెలిపాడు. మహిళ వద్ద గంజాయిని తీసుకుని కత్తి యశ్వంత్, పోలవరపు అజరు, ఏకశిరి సూర్యనారాయణ, కంబాల శ్రీనాథ్‌రెడ్డి తదితరులకు విక్రయించినట్లు చెప్పాడు. వారు ఆ గంజాయిని తిరిగి షేక్ షబ్బీర్, ఆలూరి వెంకట మణిరత్నం, మోపర్తి దేవదాసు, ప్రసాదం తరుణ్ కుమార్, విన్నకోట భరత్ కళ్యాణ్ మొదలైన వారికి 5 గ్రాముల ప్యాకెట్ రూ.500 చొప్పున విక్రయించారని విచారణలో తేలినట్లు పట్టణ సిఐ ఎల్. వీరానాయక్, ఎస్ఐ వి.శ్రీహరి తెలిపారు. సాయి మణికంఠరెడ్డి, యశ్వంత్, సూర్యనారాయణ, శ్రీనాథ్‌రెడ్డి, షబ్బీర్, వెంకట మణిరత్నం, దేవదాసు, తరుణ్ కుమార్, భరత్ కళ్యాణ్‌ను అరెస్టు చేశామని, అజరు, ప్రసన్నకుమారి, ప్రశాంత్ పరారీలో ఉన్నారని చెప్పారు.

# నాగారం 7వ వార్డులో అక్రమ కట్టడాల పర్వం!

## టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం








**నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా నాగారం అక్టోబర్ 24**

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో అనుమతులకు మించి అదనపు కట్టడాల నిర్మాణాలు విచ్చలవిడిగా జరుగుతున్నప్పటికీ, టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికుల ఆగ్రహానికి కారణమవుతోంది. మున్సిపాలిటీ నిధులకు గండి కొడుతూ, ఇష్టానుసారంగా నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు:

ఏడవ వార్డులోని పలు ప్రాంతాల్లో భవన నిర్మాణదారులు మున్సిపల్ అధికారుల నుంచి తీసుకున్న అనుమతులను ఉల్లంఘిస్తున్నారు. సెట్ బ్యాక్‌లను వదిలిపెట్టకపోవడం, నిబంధనలకు మించి అదనపు అంతస్తులను నిర్మించడం, పార్కింగ్ స్థలాలను సైతం నివాస ప్రాంతాలుగా మార్చడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ అదనపు కట్టడాల వలన మురుగు నీటి వ్యవస్థ, రోడ్ల రద్దీ వంటి సమస్యలు తలెత్తుతున్నాయని, పక్కనున్న ఇళ్లకు వెలుతురు, గాలి కూడా సరిగా రావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యంపై అనుమానాలు:

నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు కనీసం నోటీసులు జారీ చేయకపోవడం లేదా నిర్మాణాలను నిలిపివేయకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అక్రమ కట్టడాలను ప్రారంభించినప్పటి నుంచీ అవి పూర్తయ్యే వరకు కూడా అధికారులు కనీసం తనిఖీలకు రాకపోవడం వెనుక పెద్ద ఎత్తున సహకారం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయాన్ని పక్కదారి పట్టిస్తూ, నిబంధనలు పాటించేవారికి అన్యాయం చేస్తున్న అక్రమార్కులకు కొందరు అధికారులు సహకరిస్తున్నారని స్థానిక ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు.

తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్:

మున్సిపాలిటీ నిధులకు నష్టం కలిగిస్తూ, ప్రజలకు ఇబ్బందులు సృష్టిస్తున్న ఈ అక్రమ నిర్మాణాలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై జరిమానాలు విధించడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భాగాలను కూల్చివేయాలని కోరుతున్నారు. అంతేకాకుండా, అక్రమార్కులకు సహకరిస్తూ, మున్సిపల్ చట్టాలను ఉల్లంఘిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, నాగారం మున్సిపాలిటీలో పారదర్శక పాలనను నెలకొల్పాలని కోరుతున్నారు.

# కాల్పుల కలకలం: గోరక్షకుడిపై కాల్పులు, యశోదలో చికిత్స

**పోచారం లో అక్రమ గోవుల రవాణా అడ్డుకునే ప్రయత్నంలో దాడి**

**నిందితుడు ఇబ్రహీంపై కేసు నమోదు, ప్రత్యేక బృందాలతో గాలింపు**

**బీజేపీ నేతల పరామర్శ, ప్రభుత్వ వైఖరిపై విమర్శలు**



నివాస్ న్యూస్ మేడ్చల్ జిల్లా పోచారం అక్టోబర్ 23 రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పోచారం పోలీస్ స్టేషన్ పరిధి, రాక్‌వుడ్ స్కూల్ సమీపంలో బుధవారం సాయంత్రం కాల్పుల కలకలం సృష్టించింది. గోరక్షకుడిగా పేరున్న సోను సింగ్ అలియాస్ ప్రశాంత్‌పై తుపాకీతో కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సోను సింగ్‌ను చికిత్స నిమిత్తం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.

ఘటన వివరాలు:

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఘట్‌కేసర్ ప్రాంతంలో గోవులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని సోను సింగ్ అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో, అక్కడే ఉన్న ఇబ్రహీం అనే వ్యక్తి తన వద్ద ఉన్న తుపాకీతో సోను సింగ్‌పై కాల్పులు జరిపినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నిందితుడు ఇబ్రహీంకు ఎంఐఎం నాయకులతో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

కాల్పుల ఘటన గురించి తెలియగానే రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పోచారం పోలీసులు ఇబ్రహీంపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని త్వరగా అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు అధికారులు వెల్లడించారు.

రాజకీయ రంగు:

ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. తీవ్రంగా గాయపడిన సోను సింగ్ (ప్రశాంత్)ను గురువారం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మరియు బీజేపీ నేత డా. చీకోటి ప్రవీణ్ యశోద ఆసుపత్రిలో పరామర్శించనున్నారు. గోవుల రక్షణలో నిమగ్నమై ఉన్న కార్యకర్తలపై జరుగుతున్న దాడులను బీజేపీ తీవ్రంగా ఖండించింది. అక్రమ గోవుల రవాణాపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని డిమాండ్ చేసింది. ఈ ఘటన ప్రభుత్వ వైఖరికి అద్దం పడుతోందని ఆ పార్టీ నేతలు విమర్శించారు.

# పోచారం గోరక్షకుడిని యశోద ఆస్పత్రిలో పరామర్శించిన బీజేపీ నేతలు - ఈటల రాజేందర్ తీవ్ర ఖండన

## దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్

**నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా, నాగారం అక్టోబర్ 23**



మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్‌కేసర్ వద్ద గోవుల అక్రమ రవాణాను అడ్డుకునే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడిన గోరక్షకుడు ప్రశాంత్ (సోను)లిను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు మరియు ఎంపీ ఈటల రాజేందర్ గురువారం యశోద ఆసుపత్రిలో పరామర్శించారు. ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, గోరక్షకులపై దాడి జరగడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. గోవులను అక్రమంగా తరలిస్తున్న వారికి ఎంఐఎం నేతల మద్దతు, కాంగ్రెస్ నాయకుల అండదండలు ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనపై పూర్తి బాధ్యత వహించాల్సి ఉందని ఆయన స్పష్టం చేశారు. "మన దేశంలో గోవులను పూజిస్తాం. గోమాత రక్షణ కోసం సనాతన ధర్మాన్ని నమ్మిన భక్తులు కృషి చేస్తున్నారు. అలాంటి వారిపై దాడులు చేయడం అసహ్యకరమైన చర్య," అని ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఆయన పోలీసులను కోరారు. ప్రశాంత్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఈటల, వారికి ధైర్యం చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు మాట్లాడుతూ, గోవుల రక్షణ కోసం కృషి చేస్తున్న కార్యకర్తలపై దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. గోవుల అక్రమ రవాణాపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి, గోరక్షకులకు భద్రత కల్పించాలి అని ఆయన డిమాండ్ చేశారు.

# ఏపీలో భారీ నుంచి అతి భారీ వర్షాలు? పాఠశాలలకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం!

**అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 23**




ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గురువారం పలు జిల్లాల్లో స్కూళ్లకు సెలవులు ప్రకటించారు.నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, తిరుపతి, జిల్లాల్లో ఇవాళ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ఆయా జిల్లాల్లో స్కూళ్లు మూసివేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురవడంతో నిన్న కూడా నెల్లూరు జిల్లా లో స్కూళ్లకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. ప్రజలకు సమస్యలు ఎదురైతే 0861- 2331261, 7995576699 నంబర్లకు కాల్ చేసి చెప్పొచ్చని తెలిపారు ఏపీలో మరో 5 రోజులు ఉరుములు పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వల్ల ఏపీ వ్యాప్తంగా వర్షాలు కురుస్తు న్నాయని వివరించారు. శనివారం వరకు మత్స్య కారులు చేపల వేటకు వెళ్లకూడదని అధికారులు సూచించారు. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలని ప్రభావిత జిల్లాలకు పంపారు.

# మూగ జీవికి ప్రాణం పోసిన 1962 వెటర్నరీ అంబులెన్స్ సిబ్బంది

## 1962 వెటర్నరీ అంబులెన్స్ సిబ్బంది సేవలకి సెల్యూట్






నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా: జిల్లా కేంద్రంలో సివిల్ లైన్ ప్రాంతంలో ఆవు ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆవుకు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ గోరక్ష సభ్యులు1962 వెటర్నరీ మరియు అంబులెన్స్ సిబ్బంది సహకారంతో ప్రాణం పోశారు. జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్ సమీపంలో ఓ ఆవు బిడ్డకు జన్మనిచ్చింది. ఇదే సమయంలో కడుపులో నుంచి గర్భసంచి కిందపడిపోయి ప్రాణాపాస్థితిలో కొట్టుమిట్టాడుతూ కనిపించింది. గమనించిన విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ గోరక్ష సభ్యులు నారాయణపేట వెటర్నరీ అధికారులకు మరియు 1962 వెటర్నరీ అంబులెన్స్ సిబ్బందికి సమాచారం చేరవేశారు. వెంటనే సమాచారం అందుకున్న సంచార పశు వైద్య1962 వాహనం వెటర్నరీ సిబ్బంది సంఘటన స్థలానికి వెంటనే చేరుకొని సుమారు రెండు గంటల పాటు చికిత్సలు చేశారు. కడుపులో నుంచి బయటపడిన ఆవు గర్భసంచిని తిరిగి కడుపులోకి చేర్చారు. అక్కడనే వైద్యం చేసి ఆవుకి ప్రాణం పోశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఆవు ప్రాణాపాస్థితిలో ఉందని 1962 కి కాల్ చేయగానే వెంబడి స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని ఆవుకి పునర్జన్మను ఇచ్చిన 1962 వెటర్నరీ సిబ్బంది మరియు వెటర్నరీ వైద్యులను చంద్రశేఖర్, ఉమేష్, శివ, భీమ్ రెడ్డి లను విశ్వహిందూ పరిషత్ సభ్యులు డాక్టర్ మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వెటర్నరీ అంబులెన్స్ సిబ్బందిని మరియు వెటర్నరీ వైద్యులను ఘనంగా శాలువాలతో సత్కరించారు

# ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం కేంద్రంలో రైతు వేదిక నందు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి , నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ , నర్వ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు%ం% శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు ఏ. రవికుమార్

వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

మక్తల్ నియోజకవర్గం నర్వ గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో నర్వ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది, గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం లో గ్రామ పరిసర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా150మందికి పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా80 మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది, నర్వ మండలం లోని చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న రీతిలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటి చూపు ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సూచన మేరకు వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో ఇప్పటికే మక్తల్ ,కృష్ణ%ం% మాగనూర్, ఉట్కూర్ మండలాల్లోని వివిధ గ్రామాల వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేలాది సంఖ్యలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి దాదాపు కొన్ని వందల మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించడంతోపాటు కళ్ల అద్దాలు%ం% మందులు అందజేయడం జరిగిందని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు తెలిపారు. కంటి చూపు సమస్యలతో చాలా ఇబ్బందులకు గురయ్యే వారమని, కనీసం తమ అవసరాలు సైతం చేసుకోలేక ఇతరులపై ఆధారపడే స్థితిలో ఉన్న తమకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కంటి శస్త్ర చికిత్సలు చేయించి తిరిగి తమకు కంటి చూపు పూర్వపు స్థితిలో తీసుకువచ్చి తమ కంటి సమస్యలను దూరం చేసిన రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కి మరియు శ్రీహరన్న సేవాసమితి సభ్యులకు ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి నియోజక వర్గంలో ఎక్కడ కూడా కంటి సమస్యలు ఉన్నవారు లేకుండా ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటిచూపు అందించాలన్నదే తమ ధ్యేయమని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు చెబుతున్నారు. కార్యక్రమంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్, మహమ్మద్ హుస్సాముద్దీన్ , మహమ్మద్ అఫ్రోజ్ , నరసింహ, వీరితోపాటు నర్వ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు శరణప్ప, నాగన్న శ్రీనివాస్ రెడ్డి, గడ్డం నరసింహ, డైరెక్టర్ నరేష్, బి.నరసింహ, రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వైద్య నిపుణులు ప్రమోద్, సత్యం గౌడ్, ఖాజా మైనుద్దీన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా.మక్తల్ మండలంలోని పంచదేవ్ పాడ్లో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గణేష్ కుమార్ ప్రారంభించారు. రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి, వారికి మద్దతు ధర అందించడం ఈ కేంద్రం లక్ష్యం. ఏపీఎం నారాయణ, ఏఎంసీ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు.

# కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన పత్తి తేవాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం.పత్తి కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన పత్తిని తీసుకుని వచ్చి సరైన మద్దతు ధర పొందాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం ఊట్కూరు మండలం నిడుగుర్తి రైతు వేదికలో పత్తి రైతులకు కపాస్ కిసాన్ యాప్పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడుతూ.. రైతులు పత్తిని ఆరబెట్టి తేమ 8 నుంచి 12 శాతం మధ్యలో ఉండేలా చూసుకోవాలని చెప్పారు. అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్-2047 లో ముస్లింలు భాగస్వాములు కావాలి



నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: కొత్తగూడెం తెలంగాణ రైజింగ్ 2047–సర్వేలో ముస్లిం విద్యార్థులు, మేధావులు,ఉద్యోగులు, నిరుద్యోగులు,మస్జిద్ కమిటీ సభ్యులు పాల్గోనాలని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ.యాకూబ్ పాషా గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. 2047 నాటికి దేశ స్వాతంత్ర్యానికి 100 యేళ్ళు పూర్తి అవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజలనుంచి తగు సలహాలు సూచనలు స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్–2047' సిటిజన్ సర్వే నిర్వహిస్తుందని కావున ముస్లింలు తమ అమూల్యమైన సలహాలు సూచనలు ఈ నెల 25 లోపు www.telangana.gov.in / telanganarising వెబ్సైట్ నందు నమోదు చేయాలని కోరారు.

# ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలి




**హైద్రాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలి అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలి పనుల వేగవంతానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ అధికారులతో వెంటనే ఒక సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలి ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం శ్రీ రేవంత్ రెడ్డి

# నేడు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

తెలంగాణ ప్రభుత్వం నేడు పలు కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకోనుంది, గురువారం మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, అధ్యక్ష తన కేబినెట్ సమావేశం జరగనుంది, ఈ సమావేశం లో స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై న్యాయ నిపు ణుల కమిటీ సమర్పించిన నివేదికను మంత్రి మండలి పరిశీలించనుంది. అదే విధంగా, స్థానిక ఎన్నికల్లో అమల్లో ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' రద్దు చేయడానికి సంబంధించిన ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలపనున్నట్లు సమాచారం.కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణ పనుల డిజైన్ టెండర్లు, అలాగే ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్ట్ నిర్మాణం, మున్నేరు వాగు రిటైనింగ్ వాల్, పంచాయ తీ రాజ్, ఆర్ అండ్ బీ శాఖలకు సంబంధించిన పలు అంశాలు సమావేశం లో చర్చకు రానున్నాయి. అంతేకాక, ఎస్సారెస్పీ స్టేజ్ – 2 ప్రాజెక్టుకు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, పేరు ఖరారు చేసే ప్రతిపాదనకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. మొత్తం మీద నేటి కేబినెట్ సమావేశం తెలంగాణ ప్రభుత్వ భవిష్యత్ అభి వృద్ధి దిశగా కీలక మలుపు తిప్పనుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి

# మండల స్థాయి అధికారులతో రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాచలం నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

దుమ్ముగూడెం మండలం ఎంపీడీవో ఆఫీస్ నందు ఏర్పాటుచేసిన మండల స్థాయి రివ్యూ మీటింగ్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మండలంలోని సమస్యల గురించి తెలుసుకొని, వాటిని పరిష్కారించడానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఇట్లు ప్రోగ్రామ్ ఇన్చార్జి MD నవాబ్

# ఏపీ విధానాలు పరిశీలించి పెట్టుబడులు పెట్టండి

## సరైన పారిశ్రామిక ప్రతిపాదనలకు తక్షణం ఆమోదం
## దుబాయ్ లో సీఐఐ భాగస్వామ్య సన్నాహక సదస్సు రోడ్ షో లో సీఎం చంద్రబాబు
## పారిశ్రామికవేత్తలతో రోడ్ షోలో రాష్ట్రాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

అక్టోబర్ 24 దుబాయ్, అక్టోబరు 22 ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ విధానాలను, అనువైన పరిస్థితులను పరిశీలించాకే పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుబాయ్ లోని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం యూఏఈలోని దుబాయ్ కు చేరుకున్న ముఖ్యమంత్రి సీఐఐ నిర్వహించిన రోడ్ షో కార్యక్రమానికి హాజరయ్యారు. ఏపీలోని అపారమైన అవకాశాలను వారికి వివరించారు. దుబాయ్ వేదికగా పెట్టుబడుల సాధనలో భాగంగా చేపట్టిన రోడ్ షోలో రాష్ట్రాన్ని ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషనుకు యూఏఈ పారిశ్రామిక వేత్తలు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చి గౌరవించారు. రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వివరిస్తూ... పెట్టుబడిదారులకు భరోసా ఇచ్చేలా ముఖ్యమంత్రి ప్రసంగం సాగింది. వ్యవసాయం మొదలుకుని టెక్నాలజీ వరకు...గనుల నుంచి స్పేస్ టెక్నాలజీ వరకు చిప్ మొదలుకుని షిప్ బిల్డింగ్ వరకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి సుదీర్ఘంగా పారిశ్రామిక వేత్తలకు వివరించారు. పెట్టుబడులతో పాటు ప్రజా సంక్షేమం కోణంలో చేస్తున్న పాలనా అంశాల గురించీ వారికి వివరించారు. గడచిన 16 నెలలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తున్న భారీ పెట్టుబడుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు.




ఫ్యూచర్ టెక్నాలజీల కేంద్రం విశాఖ

"గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ సంస్థ భారీ పెట్టుబడితో విశాఖలో ఏఐ డేటా హబ్ ను ఏర్పాటు చేస్తోందని సీఎం తెలిపారు. ఆధునికత సాంకేతికతతో భవిష్యత్ నగరంగా విశాఖ తయారవుతుందని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ

దుబాయ్ దేశంలో టూరిజం బాగా అభివృద్ధి చెందింది. దుబాయ్ దేశ జనాభా 3 మిలియన్లు... కానీ ఈ దేశాన్ని ఏడాదిలో సందర్శించే పర్యాటకుల సంఖ్య 18 మిలియన్లు. ఏపీలో కూడా పర్యాటకాన్ని బాగా అభివృద్ధి చేస్తున్నాం. టూరిజం ప్రాంతాలే కాకుండా... ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాంతాలు కూడా ఉన్నాయి. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిరుపతి దివ్య క్షేత్రం ఏపీలోనే ఉంది.

7 యాంకర్ హబ్స్... 25 థిమెటిక్ సర్క్యూట్స్, 3 నేషనల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ఆతిథ్య రంగాన్ని అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగంగా స్టార్ హోటళ్లకు అనుమతులిచ్చాం. టూరిజం రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చాం. ఆర్సెల్లార్ మిట్టల్ రూ. లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్నాం. ఏపీలో 48 యూనివర్శిటీలున్నాయి.. 9 జాతీయ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి... స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇస్తున్నాం. మైక్రోసాఫ్ట్ ద్వారా హైదరాబాద్ అభివృద్ధి జరిగింది... ఇప్పుడు గూగుల్ ద్వారా విశాఖ అభివృద్ధి జరుగబోతోంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి చాలా అవకాశాలున్నాయి. ఏపీ వ్యవసాయాధారిత రాష్ట్రమైనా...వివిధ రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం. రాయలసీమలో ఉద్యావన రంగంలో, తీర ప్రాంతాల్లో ఆక్వా కల్చర్ కు అద్భుత అవకాశాలు ఉన్నాయి. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారుల లాంటి మౌలిక సదుపాయలు కల్పిస్తున్నాం.అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

సరైన పారిశ్రామిక ప్రతిపాదనలకు వెంటనే ఆమోదం

టెక్నాలజీతో వచ్చే లాభాలను అర్థం చేసుకుని నేను ఐటీని ప్రమోట్ చేశాను. 2047 నాటికి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యంగా పని చేస్తున్నాం. తమ దేశ ఆవిర్భావాన్ని గుర్తు చేసుకునేలా దుబాయ్ నూతన ప్రణాళికల్ని అమలు చేస్తోంది. 2071 నాటికి భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకున్నారు. అమరావతిలో లైబ్రరీ నిర్మాణం కోసం రూ.100 కోట్లు విరాళం ఇవ్వడానికి ముందుకు వచ్చిన శోభా గ్రూప్ కు ధన్యవాదాలు. ఏపీ ప్రభుత్వానికి ఉన్న క్రెడిబులిటీ వల్లే విరాళం ఇచ్చేందుకు శోభా గ్రూప్ ముందుకు వచ్చింది. దుబాయ్ లోని పారిశ్రామిక వేత్తలను వచ్చే నెల 14,15 తేదీల్లో విశాఖలో జరిగే పార్టనర్ షిప్ సదస్సుకు ఆహ్వానిస్తున్నాను ఎంఓయూల తో పాటు సరైన ప్రతిపాదనలతో వస్తే పరిశ్రమల ఏర్పాటుకు వెంటనే ఆమోదం కూడా ఇచ్చేస్తాం. ఏపీకి రండి.రాష్ట్రంలో ఉన్న అవకాశాలను పరిశీలించండి... పెట్టుబడులు పెట్టండి." అని ముఖ్యమంత్రి అన్నారు.

# కెసిఆర్ జూబ్లీహిల్స్‌లో భారీ మెజార్టీ కోసం గట్టి ప్రయత్నం చేయాలి కేసీఆర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

కెసిఆర్ హైదరాబాద్ జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఉప ఎన్నికలో మాగంటి సునీత గోపీనాథ్ గెలుపును జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పటికే ఖాయం చేశారని, పార్టీ నేతలు ప్రజలవద్దకు వెళ్లి వారితో మమేకమై కాంగ్రెస్ దుష్ట పాలన పట్ల మరింత అవగాహన కల్పించి భారీ మెజారిటీ కోసం గట్టి ప్రయత్నం చేయాల్సి ఉన్నదని పార్టీ నేతలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పునరుద్ఘాటించారు.బి నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీ పాలనతో ఇప్పటికే రాష్ట్రం గుల్ల గుల్ల అయ్యిందని, ఇక జూబ్లీహిల్స్‌లో తన అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఓ రౌడీషీటర్‌ను నిలబెట్టి హైదరాబాద్ ప్రజల విజ్ఞతకు కఠిన పరీక్ష పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.బి విజ్ఞులైన జూబ్లీ హిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన రౌడీ షీటర్ ఫ్యామిలీ నుంచి వచ్చిన అభ్యర్థిని చిత్తుగా ఓడించి, జూబ్లీహిల్స్ గౌరవాన్ని హైదరాబాద్లో శాంతి భద్రతలను కాపాడుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో, బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపు లక్ష్యంగా, పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన, ఎర్రవెల్లి నివాస ప్రాంగణంలో సన్నాహక సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో.. పోటీలో ఉన్న అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ సహా, ఉప ఎన్నిక కోఆర్డినేటర్లుగా ఉన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ సీనియర్ నేతలు మాజీ మంత్రులు ఎమ్మెల్యేల హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎమ్మెల్సీ మహమూద్ అలీ, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, జి జగదీశ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, పాల్గొన్నారు.

వీరితో పాటు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల, క్లస్టర్ల ఇంచార్జులు పాల్గొన్నారు. వారిలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు,మాజీ ఎమ్మెల్యేలు, మాజీ చైర్మన్లు, పార్టీ సీనియర్ నేతలు, ముఖ్య నేతలు, స్థానిక కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, తదితర పార్టీ కీలక నేతలు పాల్గొన్నారు.

ఈ సమావేశం సందర్భంగ పార్టీ అభ్యర్థి గెలుపు దిశగా ఇప్పటికే ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతున్న నేపథ్యంలో%ా% క్షేత్రస్థాయిలో ఇప్పడిదాకా కొనసాగుతున్న ప్రచారం సంబంధిత అంశాల మీద అధినేత కు ఇంచార్జిలు రిపోర్ట్ చేశారు.

పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలు ఎత్తుగడలు, కార్యాచరణకు సంబంధించి, అధినేత కేసీఆర్ సమావేశంలో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో రాష్ట్రంలో దిగజారిన అభివృద్ధి గురించి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో తలెత్తిన ప్రమాదకర పరిస్థితులను గురించి వారికి ఇంటింటికీ తిరిగి వివరించాలని పార్టీ నేతలకు అధినేత కేసీఆర్ ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనాకాలంలో అమలు చేసిన అభివృద్ధికార్యక్రమాలు, మానవీయ కోణంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎందుకు మాయమయ్యాయనే విషయాన్ని ప్రజలతో కలిసి చర్చించాలని అధినేత కేసీఆర్ సూచించారు.బి

# జేసీ ప్రభాకర్ రెడ్డికి చేదు అనుభవం

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 23**

టీడీపీ సీనియర్ నేత జేసీకి అపాయింట్మెంట్ ఇవ్వని అనంతపురం ఎస్పీ జగదీష్. ఐపీఎస్ అధికారి తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జేసీ ప్రభాకర్ రెడ్డి. జేసీ ప్రభాకర్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించిన ఎస్పీ జగదీష్. తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చేందుకు ఎస్పీ కార్యాలయానికి వచ్చిన జేసీ ప్రభాకర్ రెడ్డి. గంట సేపు వేచి ఉన్నా జేసీ ప్రభాకర్ రెడ్డి కి అపాయింట్మెంట్ ఇవ్వని ఎస్పీ జగదీష్.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ అక్టోబర్ 28వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ర్యాలీ నిర్వహించి,సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించి,కోటి సంతకాలు సేకరణ మరియు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలలో అవగాహన కల్పించనున్నారు. రేగం మత్స్యలింగం అరకు నియోజకవర్గ శాసనసభ్యులు

సమాచారం నిమిత్తము !

శెట్టి . అప్పాలు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి , ఉమ్మడి విశాఖ జిల్లా, మాజీ జిల్లా అధికార ప్రతినిధి వైఎస్.ఆర్.సి.పి , అరకు నియోజకవర్గం , అల్లూరి సీతారామరాజు జిల్లా .

## బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ



**ములుగు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు ములుగు మండలం పత్తిపల్లి గ్రామానికి చెందిన మూడు లాలూ జీవనోపాధి కోసం మేడారంలో హెూటల్ పెట్టుకుని జీవనం గడుపుతుండగా 2 రోజుల క్రితం హఠాత్తుగా గుండె పోటు వల్ల మరణించడం జరిగింది ఈ రోజు వారి నివాసంలో వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి 50 కేజీల బియ్యం సాయం చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,వారి కుటుంబానికి మంత్రి వర్యులు సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అండగా ఉంటారని ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు పోరిక బద్రూ,మండల పార్టీ ఉపాధ్యక్షుడు అర్షం రఘు,గ్రామ కమిటీ అధ్యక్షుడు ధరావత్ సారయ్య,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కారం రాజేందర్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మూడు రవీందర్,సీనియర్ నాయకులు నాగవత్ ప్రతాప్,యూత్ నాయకులు పొడిశెట్టి రాజేందర్,పోరిక రాజేందర్,అజ్మీరా వెంకటేష్,గ్రామ నాయకులు పాల్గొన్నారు

## గ్రూప్ - 1లో డీఎస్పీగా ఎంపికైన దైనంపెల్లి ప్రవీణ్‌కు ఘన సన్మానం



**నివాస్ న్యూస్ వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 23**

ఏటూరునాగారం మండలానికి చెందిన ప్రతిభావంతుడైన యువకుడు దైనంపెల్లి ప్రవీణ్ గ్రూప్–1 పరీక్షల్లో ప్రతిభ కనబరచి డీఎస్పీ (Deputy Superintendent of Police) హెూదా సాధించడం పట్ల ఊరుగొండ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ గారు ఊరుగొండ గ్రామానికి విచ్చేయగా, గ్రామ యువజన నాయకులు ఘనంగా శాలువాతో సన్మానం చేసి ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో జన్ను విద్యా సాగర్, జన్ను సాంబయ్య, పొలెపాక రాజు, జన్ను ఆర్మీ మధు, జన్ను రమేశ్, జన్ను విజయ్, నల్ల మహేశ్, జన్ను శ్రీకాంత్, జన్ను దినేశ్ తదితర యువకులు పాల్గొన్నారు. గ్రామ యువతలో ప్రవీణ్ విజయంతో కొత్త ఉత్సాహం నెలకొంది. కృషి, పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన ప్రేరణగా నిలిచారు.

## రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన







**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 23**

సలహాదారులు వేం నరేందర్ రెడ్డి. ని వారి నివాసంలో కలిసి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోనీ సమస్యలు మరియు అభివృద్ధి గురించి చర్చించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్

## వ్యభిచార ముఠా గుట్టురట్టు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 23**

బంజారాహిల్స్‌లోని ఆర్ ఇన్ హెూటల్లో వ్యభిచార ముఠా గుట్టురట్టు. ఆర్ ఇన్ హెూటల్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు సోదాలు. విదేశీ యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా. విదేశీ అమ్మాయిలతో పాటు నిర్వాహకుల అరెస్ట్. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్ బ్యూరో : తెలంగాణ స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లో సెక్షన్ 21(3)ని తొలిగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆర్డినెన్స్ ద్వారా పంచాయతీరాజ్, పురపాలక చట్టాల సవరణ చేయనున్నారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్ పునరుద్ధరతో పాటు పలు పాలనాపర అంశాలపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకున్నారు.

# చీకట్లు ముసిరిన గిరిజన గ్రామం

### దారి లేక అభివృద్ధికి దూరం
### గిరిజన గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించండి
### ఐటిడిఏ పిఓ కి వినత పత్రం అందజేసిన పాల్వంచ దుర్గ



**మణుగూరు మండలం నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

మణుగూరు, పినపాక నియోజక వర్గం లోని కరకగూడెం మండలం కన్నయి గూ డెం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగూర్ గూడెం గ్రామానికి విద్యుత్, రోడ్డు సౌక ర్యం కల్పించాలని,మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ కోరారు. గురువారం ఈ విష యం పై ఐటిడిఏ కార్యాలయంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం దుర్గా మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడుస్తున్నప్పటికీ నేటికీ గిరిజన గ్రా మాలకు కరెంటు లేకపోవడం దారుణమ న్నారు. విద్యుత్ సౌకర్యం లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో పాములు, అడవి జం తువులతో గ్రామస్తులు ఇబ్బంది పడుతు న్నారని పేర్కొన్నారు. గ్రామానికి మంజూ రై వచ్చిన కరెంట్ స్తంభాలు సామగ్రి కరెం ట్ లైన్ వేయకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సమ స్యపై అధికారులకు ఎన్నిసార్లు మొరపె ట్టుకున్నా ఫలితం లేకుండా పోతోందన్నా రు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పం దించి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పిం చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టర్‌ను నేరుగా కలిసి సమస్యను విన్న విస్తామని, అవసరమైతే ప్రత్యక్ష ఆందో ళన కార్య క్రమాలు చేపడతామని హెచ్చ రించారు.

# సినీ ప్రపంచపు రారాజు

### ప్రజల హృదయాలలో "డార్లింగ్ ప్రభాస్"!
### నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి అక్టోబర్ 23
### (జన్మదిన శుభాకాంక్షలతో – 23 అక్టోబర్ 1979)



తెలుగు చలనచిత్ర రంగంలో తన సునామీ ప్రభావాన్ని చూపి, ప్రపంచం దృష్టిని ఆకర్షించిన పేరు ు ఉప్పలపాటి వెంకట సూర్యనారాయణ ప్రభాస్ రాజు. ఈ రోజు, అక్టోబర్ 23న, 47వ వసంతంలోకి అడుగుపెడుతున్న ప్రభాస్, కేవలం ఒక నటుడు కాదు ు ఒక స్ఫూర్తి, ఒక భావన, ఒక విశ్వాసం. 23 సంవత్సరాల సినీ ప్రయాణం – 23 సినిమాలు, 23 విజయాల కథ! 2002లో "ఈశ్వర్" సినిమాతో తెరపైకి అడుగుపెట్టిన ఈ యువరాజు, ఇప్పుడు తెలుగు సినిమా పరిమితులను దాటి భారతీయ సినిమాకే ఒక గర్వకారణం అయ్యాడు.

ఛత్రపతిలో సెంటిమెంట్ రాజు,
డార్లింగ్‌లో ప్రేమ రాజు,
బిల్లాలో స్టైల్ రాజు,
బాహుబలిలో రికార్డుల రారాజు,
సలార్లో శక్తి రారాజు,
కల్కిలో గ్రాఫిక్ మహారాజు.

ప్రతి పాత్రలో ఓ నిబద్ధత, ప్రతి చూపులో ఓ గౌరవం, ప్రతి మాటలో ఓ వినయం కనిపిస్తుంది.

ప్రభాస్ – పేరు కాదు, ప్రజల నమ్మకం!

ప్రభాస్ తన స్టార్‌డమ్‌ను ప్రజల సేవకు, జవాబుదారీతనానికి చేర్చిన అరుదైన వ్యక్తి.

తన తాత కృష్ణం రాజు విలువలను గుండెల్లో పెట్టుకుని, తాను కూడా స్వీయ నిబద్ధతతో, వినయంతో ముందుకు సాగుతున్నాడు.

ఆత్మవిశ్వాసం, నిస్వార్థం, వినయం ు ఇవే ప్రభాస్‌కి ఉన్న నిజమైన బిరుదులు.

సినిమా తెరపై రారాజు అయినా, మనసులో మాత్రం మంచితనపు మహారాజు!

ప్రభాస్ ప్రభావం – ప్రపంచం దాకా తెలుగు గర్వం!

బాహుబలి సిరీస్ తో ప్రపంచం మొత్తాన్ని తెలుగు సినిమాకి ఆకర్షించిన ఈ హీరో, "ఇండియన్ సినిమాకి గ్లోబల్ ఫేస్" గా నిలిచాడు.

ప్రభాస్ అంటే ు సైలెంట్ స్టార్డమ్.

ఆడంబరం లేకుండా, ఆత్మవిశ్వాసంతో ప్రపంచాన్ని గెలుచుకున్న మణి.

ప్రభాస్‌కి మనసారా శుభాకాంక్షలు!

ప్రభాస్ , మీ కళ, మీ వినయం, మీ గుణం ు ఇవన్నీ ఈ తరం యువతకి ప్రేరణ.

మీరు ఇలాగే మరిన్ని విశేషాలు సృష్టించి, తెలుగు తల్లి గర్వకారణంగా నిలవాలని కోరుకుంటూ...

జన్మదిన శుభాకాంక్షలు డార్లింగ్ ప్రభాస్ రాజు కి!

సినీ జగత్తుకే కాదు, మానవతా విలువలకూ రారాజుగా మీరు చిరస్థాయిగా నిలవాలి!

నివాస్ న్యూస్ ప్రత్యేక నివేదిక

"హృదయాలకి హాయిని, సినీ ప్రపంచానికి శోభను అందించే డార్లింగ్ ప్రభాస్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు!"

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు ఎం3 వెర్షన్ ఈవీఎంలతో ఓటింగ్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 23**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు 211 మంది అభ్యర్థులకు సంబంధించి మొత్తం కలిపి 321 సెట్ల నామినేషన్లు దాఖలయ్యాయి. వాటిలో 135,81 మంది అభ్యర్థు లవి సెట్ల నామినేషన్లను అధికారులు ఆమోదించా రు. మరో 186 సెట్ల నామినే షన్లను 130 మంది అభ్య ర్థులవి తిరస్కరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తన అఫిడవిట్‌లో పలు అంశాలను పేర్కొనలేదని అధికారులకు ఫిర్యాదులు వచ్చాయి. డిక్లరేషన్ ఇవ్వాలని సునీతకు రిటర్నింగ్ అధికారి సూచించారు. అలాగే, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సమర్పిం చిన పత్రాల్లోనూ తప్పులు న్నాయని ఫిర్యాదులు వచ్చాయి. ఆయనను రిటర్నింగ్ అధికారి వివరణ కోరారు. ఆ తర్వాత మాగం టి సునీత, నవీన్ యాదవ్ నామినేషన్లను అధికారులు ఆమోదించారు.

ఎం3 వర్షన్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్స్‌తో ఓటింగ్!

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బ్యాలెట్ పేపర్లు వాడబోమని ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 11న జరిగే ఈ ఎన్నికల్లో ఎంత మంది అభ్యర్థులు పోటీలో ఉన్నా ఎం3 వెర్షన్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్స్ (EVMs)నే ఉపయోగిస్తామని తెలిపింది.

ఎన్నికల అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎం3 మెషీన్లతో ఒక కంట్రోల్ యూనిట్‌కు 24 బ్యాలటింగ్ యూనిట్లను కలుపుతూ గరిష్ఠంగా 384 మంది అభ్యర్థుల వివరాలు నమోదు చేయవచ్చు.ఎం3 మెషీన్లు ఎన్నికల సంఘం రూపొందించిన మూడవ తరం యంత్రాలు. వీటిలో ఓటర్ వెరిఫయబుల్ పేపర్ ఆడిట్ ట్రయిల్ (వీవీపాట్) వ్యవస్థ ఉంటుంది. ఎం2 మెషీన్లు ఒక్క కంట్రోల్ యూనిట్‌కు 4 బ్యాలెట్ యూనిట్లను మాత్రమే కలుపుతాయి. ఎం3 మెషీన్లతో 24 యూనిట్లు కలపవచ్చు. ప్రతి యూనిట్‌లో 16 మంది అభ్యర్థుల పేర్లు నోటాతో పాటు ప్రదర్శించ వచ్చు. ఈ సదుపాయం ద్వారా ఒక్క నియోజక వర్గంలో 384 మంది అభ్య ర్థుల వరకూ వివరాలు నమోదు చేయడం సాధ్యమవుతుంది అని చెప్పారు.



# స్థానిక సంస్థల ఎన్నికలపై ఉత్కంఠ నేడు కేబినెట్ భేటీ, కీలక నిర్ణయాలు

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 2 3

బిస్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, వాటికి సంబంధించిన అంశాలే ప్రధాన అజెండాగా ఈరోజు (గురువారం) మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరగనున్న ఈ భేటీపై రాష్ట్ర ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గత కొంతకాలంగా నిలిచిపోయిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను తిరిగి ప్రారంభించడంపై కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ, నోటిఫికేషన్ విడుదలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ఎదురవుతున్న న్యాయపరమైన సవాళ్లపై మంత్రివర్గంలో ప్రధానంగా చర్చ జరగనుంది. ముఖ్యంగా, బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కోర్టులు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల విషయంలో ప్రభుత్వం ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై సీఎం మరియు మంత్రులు లోతుగా చర్చించనున్నారు. ప్రస్తుత 42% రిజర్వేషన్ల అంశంలో న్యాయపరమైన అంశాలను పరిశీలించి, కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా తదుపరి వ్యూహాన్ని రూపొందించేందుకు కేబినెట్ మొగ్గు చూపనున్నట్లు సమాచారం. ఈ మంత్రివర్గ సమావేశంలో మరో ముఖ్యమైన అంశంపై కూడా చర్చించి, నిర్ణయం తీసుకోనున్నారు. అదే, ఎన్నికల్లో పోటీకి సంబంధించి అమలులో ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేత. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లల నిబంధన అమల్లో ఉంది. దీనిని ఎత్తివేస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ప్రతిపాదనను కేబినెట్ ఆమోదానికి తీసుకురానున్నారు. ఈ నిబంధన ఎత్తివేతకు




ఆమోదం లభిస్తే, స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అనేకమంది అభ్యర్థులకు అవకాశం లభిస్తుంది. మొత్తంమీద, ఈ కేబినెట్ భేటీ కేవలం పాలనాపరమైన అంశాలకే కాకుండా, స్థానిక ప్రజాస్వామ్య వ్యవస్థకు సంబంధించిన కీలక మలుపుగా భావించవచ్చు. ఎన్నికల ప్రక్రియ పునఃప్రారంభం, రిజర్వేషన్ల వివాదం పరిష్కారం, పోటీ నిబంధనల సడలింపు వంటి అంశాలు రాష్ట్ర రాజకీయాలపై, స్థానిక పాలనపై గణనీయమైన ప్రభావాన్ని చూపనున్నాయి. సాయంత్రం 3 గంటల తర్వాత కేబినెట్ తీసుకునే నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్తుపై స్పష్టతనిస్తాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# దేశ రాజధాని ఢిల్లీలో భారీ ఎన్‌కౌంటర్!

న్యూఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 23 ఢిల్లీలోని రోహిణిలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఎన్‌కౌంటర్‌లో బీహార్‌కు చెందిన నలుగురు మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్లు హతమయ్యారు. హతుల్లో గ్యాంగ్ లీడర్ రంజన్ పాఠక్ ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో బుధవారం రాత్రి ఢిల్లీ పోలీస్ క్రైమ్ బ్రాంచ్ – బీహార్ పోలీసుల జాయింట్ ఆపరేషన్‌లో మొత్తం నలుగురు గ్యాంగ్‌స్టర్లు హతమయ్యారు. దేశ రాజధానిలో ఈ ముఠా కదలికలపై నిఘా వర్గాలు అందించిన సమాచారం మేరక ఈ ఎన్‌కౌంటర్ నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున 2:20 గంటలకు ఈ కాల్పులు జరిగాయి. ఎన్‌కౌంటర్‌లో మరణించిన గ్యాంగ్‌స్టర్లను.. రంజన్ పాఠక్ (25), బిమ్లేష్ మహ్తో అలియాస్ బిమ్లేష్ సాహ్ని (25), మనీష్ పాఠక్ (33), అమన్ ఠాకూర్ (21)గా పోలీసులు గుర్తించారు. ఈ నలుగురు నిందితులు బీహార్‌లో



అనేక క్రిమినల్ కేసుల్లో వాంటెడ్ లిస్ట్‌లో ఉన్నారు. 'సిగ్మా,అండ్ కంపెనీ' పేరుతో చెలరేగుతున్న ఈ ముఠాకు రంజన్ పాఠక్ వహిస్తున్నా డు. బీహార్‌లో నమోదైన అనేక కేసుల్లో ఈ నలుగురు పరారీలో ఉన్నారు. బీహార్ ఎన్నికలకు ముందు ఈ నలుగురు పెద్ద కుట్రకు ప్రణాళిక వేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇంతలో ఢిల్లీ, బీహార్ పోలీసు బృం దాలు వారిని ఎన్‌కౌంటర్‌లో హతమార్చడం విశేషం. కాగా ఢిల్లీలోని కరావాల్ నగర్‌కు చెందిన అమన్ ఠాకూర్ తప్ప, మిగిలిన ముగ్గురు గ్యాంగ్‌స్టర్లు బీహార్‌లోని సీతామర్హికి చెందినవారిగా పోలీసులు తెలిపారు.

# రౌడీ షీటర్లపై పోలీస్ నజర్ వారి అరాచకాలను అరికట్టడంపై కసరత్తు

**రాష్ట్రంలో 6 వేల మందిపై రౌడీ, హిస్టరీ షీట్లు**
**రౌడీ షీటర్ల కార్యకలాపాలపై ప్రత్యేకంగా నిఘా**
**కుటుంబసభ్యుల ముందే కౌన్సెలింగ్**
**కానిస్టేబుల్ ప్రమోద్ హత్యతో డిపార్ట్మెంట్ అలర్ట్**
**పాతబస్తీలో 101 మంది రౌడీ షీటర్లు 11 గ్యాంగులు**
**నగరాల నుంచి పల్లెల దాకా భూ కబ్జాలు, సెటిల్మెంట్లు**

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 23

రాష్ట్రంలో రౌడీ షీటర్లు అరాచకం సృష్టిస్తున్నారు. హైదరాబాద్ సహా రాష్ట్రంలోని పలుచోట్ల నిత్యం భూ కబ్జాలు, సెటిల్‌మెంట్లు, ఇతర దందాల్లో మునిగితేలుతున్నారు. ఈ క్రమంలో అడ్డొచ్చినవారిపై దాడులు, హత్యలకు తెగబడ్తున్నారు. హైదరాబాద్ లోనైతే ఆధిపత్య పోరుతో నడిరోడ్లపై కత్తులతో పరస్పర దాడులు చేసుకోవడం, గన్ ఫైరింగ్ లకు పాల్పడడం కామన్గా మారింది. ఇటీవలి కాలంలో జరిగిన దాడులు, హత్యల్లో రౌడీ షీటర్లు కీలకపాత్ర పోషించినట్లు పోలీస్రికార్డులు చెప్తున్నాయి. తాజాగా నిజామాబాద్‌లో రౌడీ షీటర్ షేక్ రియాజ్ ఏకంగా కానిస్టేబుల్ ప్రమోద్‌కుమార్ ను హత్య చేయడంతో పోలీస్ శాఖ అప్రమత్తమైంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రౌడీ షీటర్ల లెక్క తీస్తున్న పోలీసులు, వారిని కట్టడి చేసేందుకు ఎలాంటి వ్యూహాలు అమలు చేయాలనేదానిపై కసరత్తు చేస్తున్నారు.

ల్యాండ్ సెటిల్మెంట్లు, భూకబ్జాలు

ప్రధానంగా రౌడీ షీటర్లను స్థానిక రాజకీయ నేతలే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కొందరు పోలీస్‌అధికారులు కూడా రౌడీ షీటర్లతో సంబంధాలు పెట్టుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులూ వస్తున్నాయి. ఇలా కొంతమంది రాజకీయనాయకులు, పోలీస్‌అధికారుల అండదండలతో రౌడీ షీటర్లు రెచ్చిపోతున్నారు. హైదరాబాద్లో సివిల్ వివాదాలు, ముఖ్యంగా ల్యాండ్ సెటిల్మెంట్లు చేస్తూ కోట్లు సంపాదిస్తున్నారు. కొందరు రౌడీ షీటర్లయితే వడ్డీ వ్యాపారం చేస్తూ ఆస్తులు ఆక్రమిస్తున్నారు. ఈ క్రమంలో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయి.

ముఖ్యంగా హైదరాబాద్ పాతబస్తీ సహా అనేక బస్తీల్లో రౌడీ షీటర్లే గల్లీ లీడర్లుగా చెలామణి అవుతున్నారు. సామాన్యుల గొడవలు, ఆర్థిక వ్యవహారాలు, ఆస్తి పంపకాల్లోకీ ఎంటరై బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో దాడులు, హత్యాయత్నాలు, హత్యలకూ తెగబడ్తున్నారు. కొంతమంది రౌడీ షీటర్లు పేకాట స్థావరాలు, వ్యభిచార గృహాలు, గంజాయి, డ్రగ్సుపై లాంటి దందాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఏడు నెలల కాలంలో హైదరాబాద్‌లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తూ అరెస్టయిన వారిలో ఎక్కువ మంది రౌడీ షీటర్లే ఉన్నారని పోలీసులు చెప్తున్నారు.

జిల్లాల్లోనూ వందల్లో రౌడీ షీట్లు.

హైదరాబాద్లాంటి సిటీలోనే కాదు, జిల్లాల్లోనూ రౌడీ షీటర్లు పెరిగిపోతున్నారు. ఉదాహరణకు నిర్మల్ జిల్లాలో దాదాపు 500 మందిపై రౌడీ షీట్లు తెరిచినట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. కాగా నిజామాబాద్ లో ప్రమోద్హత్య అనంతరం పోలీస్ శాఖ ఉన్నతాధికారులు అన్ని జిల్లాల ఎస్పీలను అలర్ట్చేశారు. ఐజీ స్థాయి అధికారులు, కమిషనర్లు, ఎస్పీ స్థాయి అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై రౌడీ షీటర్ల కట్టడికి చర్యలు తీసుకుంటున్నారు.

రౌడీ షీటర్ల కదలికలపై నిఘా పెంచాలని నిర్ణయించిన అధికారులు నిర్మల్లాంటి జిల్లాల్లో స్పెషల్ టీంలను ఏర్పాటు చేశారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన రౌడీ షీటర్ల కార్యకలాపాలపై నిఘా పెట్టారు. వారు ప్రస్తుతం ఎక్కడ ఉన్నారు? ఏం చేస్తున్నారు? ఏదైనా దందాల్లో, సెటిల్మెంట్లలో ఇన్వాల్వ్ అవుతున్నారా? లాంటి వివరాలు ఆరా తీస్తున్నారు. ఎప్పట్లాగే వివిధ సందర్భాల్లో బైండోవర్చేయడం కాకుండా




ఈసారి కొత్తగా కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ఇవ్వాలని నిర్ణయించారు. వారి వెనుక ఉన్న స్థానిక నాయకులను కూడా పిలిపించి, కౌన్సెలింగ్ఇస్తామని ఓ పోలీస్ అధికారి 'వెలుగు'తో పేర్కొన్నారు. తద్వారా రౌడీ షీటర్ల ఆగడాలకు చాలావరకు అడ్డుకట్ట వేయవచ్చని తాము భావిస్తున్నట్లు తెలిపారు.

గ్రేటర్‌లో 3 వేల రౌడీ షీట్లు 3 వేల హిస్టరీ షీట్లు

హైదరాబాద్‌లోని మూడు పోలీసు కమిషనరేట్ల పరిధిలో దాదాపు 3 వేల మందికి పైగా రౌడీ షీటర్లు పోలీసుల రికార్డులో ఉన్నారు. గణేశ్శోభాయాత్ర సహా భారీ ఉత్సవాలు, ఎలక్షన్లు, వీవీఐపీల పర్యటనల సమయంలో వీరిని పోలీసులు బైండోవర్ చేస్తుంటారు. నిర్ణీత సమయం వరకు స్టేషన్‌కు పిలిపించి సంతకాలు తీసుకుంటారు.

ఈ క్రమంలోనే వరుస నేరాలు చేసే వారిపై హిస్టరీ షీట్లు, అనుమానితులపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేస్తున్నారు. ఈ మేరకు గతేడాది వరకు రాష్ట్ర వ్యాప్తంగా 3,689 మందిపై హిస్టరీ షీట్లు నమోదు కాగా, 2,758 మందిపై పోలీసులు సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేశారు. వీరికి సంబంధించి నేరాలతో కూడిన పూర్తి వివరాలను పోలీస్ డిజిటల్ రికార్డులో పొందుపరిచారు. తాజా ఘటనల నేపథ్యంలో ఇలాంటి వారిపై పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ నిర్వహించి బైండోవర్లు చేసేందుకు చర్యలు చేపట్టారు.

రౌడీ షీటర్ వేధింపులతో ఖమ్మం జిల్లా వి.వెంకటాయపాలెం జగ్యా తండాకు చెందిన బోడ సుశీల(28) అనే మహిళ సోమవారం ఆత్మహత్య చేసుకుంది. పొలంలో పని చేసుకుంటున్న సుశీలను అమ్మపాలెం గ్రామానికి చెందిన రౌడీ షీటర్ ధరావత్ వినయ్ తన కోరిక తీర్చాలని అఘాయిత్యం చేయబోయాడు. ఆమె ప్రతిఘటించడంతో దాడికి పాల్పడ్డాడు. దీంతో మనస్తాపం చెందిన బాధితురాలు ఇంటికి వచ్చి ఆత్మహత్య చేసుకుంది. స్థానిక రఘునాథపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, వినయ్‌పై నెల రోజు క్రితమే రౌడీ షీట్ ఓపెన్ కావడం గమనార్హం.

హైదరాబాద్ పాతబస్తీ ఐఎస్ సదన్‌లో రౌడీ షీటర్ నసీర్ కత్తితో హల్‌చల్ చేశాడు. ఈ నెల 1న జరిగిన ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. కత్తి చేతిలో పట్టుకుని వీధుల్లో తిరిగిన నసీర్.. పలు వాహనాలను ధ్వంసం చేశాడు. అడ్డొచ్చిన వారిపై దాడికి యత్నించాడు. హత్య, హత్యాయత్నం, చోరీ, చైన్ స్నాచింగ్ కేసుల్లో ఇతడు నిందితుడిగా ఉన్నాడు. ఈ మేరకు రౌడీ షీటర్‌గా పోలీస్ రికార్డుల్లోకి ఎక్కాడు.

వరంగల్ జిల్లా నర్సంపేట టౌన్‌లో ఓ రౌడీ షీటర్ ఇటీవల వీరంగం సృష్టించాడు. వల్లభ్ నగర్‌కు చెందిన కొంగ మురళి కుటుంబంపై రౌడీ షీటర్ ఓర్సు తిరుపతి తన అనుచరులతో వచ్చి వీరంగం సృష్టించాడు. దాడిలో మురళి కుమారుడు సాయి చేయి విరిగి, తల పగిలి రక్తస్రావం అయ్యింది. అడ్డుకునేందుకు వెళ్లిన మురళి భార్య నాగలక్ష్మి, కూతురు రేష్మ, అల్లుడు రాజు, సాయి భార్య ప్రత్యూషపై దారుణంగా దాడి చేశాడు. తిరుపతిపై ఇప్పటికే పదుల సంఖ్యలో కేసులు నమోదు కాగా, రౌడీ షీటర్‌గా పోలీసుల రికార్డుల్లోకి ఎక్కాడు.

# నేటితో ముగియనున్న మద్యం టెండర్ల గడువు?

హైదరాబాద్ నివాస్ న్యూస్

అక్టోబర్ 23తెలంగాణ రాష్ట్రంలో కొత్త మద్యం దుకాణాల లైసెన్సు ల కోసం కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియకు ఈ రోజుతో తెరపడనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం 2,620 మద్యం దుకాణాల కోసం దరఖా స్తులు చేసుకునేందుకు గురువారం సాయంత్రం 5 గంటల వరకు అవకాశం కల్పించారు. చివరి రోజు కావడంతో దరఖాస్తుదారుల నుంచి భారీ స్పందన వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.గత వారం బీసీ బంద్, కొన్ని బ్యాంకులకు సెలవులు ఉండటంతో దరఖాస్తు చేసుకోలేక పోయామని పలువురు విజ్ఞప్తి చేయడంతో, ఎక్సైజ్ శాఖ గడువును మరో రెండు రోజులు పొడిగించిన విషయం తెలిసిందే. వాస్తవానికి ఈ గడువు రెండు రోజుల క్రితమే ముగియాల్సి ఉండగా, అభ్యర్థుల సౌకర్యార్థం అక్టోబర్ 23 వరకు పొడిగిం చారు.అక్టోబర్ 18 నాటికి 89,344 దరఖాస్తులు రాగా, బుధవారం సాయంత్రం నాటికి ఆ సంఖ్య 90,316కు చేరింది. చివరి రోజున దరఖాస్తులు వెల్లు వెత్తే అవకాశం ఉ ండటంతో, ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కేంద్రాల్లో



ప్రత్యేక కౌంటర్లు, హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఆన్‌లైన్‌తో పాటు, నిర్దేశిత కౌంటర్లలోనూ దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈసారి మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలు తీసుకుంటోంది. దరఖాస్తుల స్వీకరణ ముగిసిన తర్వాత, ఈ నెల 27న లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజల సమక్షంలో, పూర్తి వీడియో రికార్డింగ్‌తో నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది. ఈ టెండర్ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం సమకూరుతుందని ఆర్థిక నిపుణులు అంచనాలు వేస్తున్నారు.

# వరంగల్ జిల్లాలో ఏసీబీ అధికారుల పేరుతో ఘరానా మోసం!

**ఆర్టీఏ అధికారుల నుంచి రూ.10.20 లక్షలు కాజేసిన దుండగులు**

వరంగల్ జిల్లా నివాస్ న్యూస్

అక్టోబర్ 24ప్రభుత్వ ఉద్యోగులే లక్ష్యంగా కొత్త తరహా మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఏసీబీ అధికారులమని నమ్మించి.. వరంగల్ ఆర్టీఏ అధికారుల నుంచి ఏకంగా రూ.10.20 లక్షలు కాజేశారు. దుండగులు ఇటీవల జరిగిన ఈ ఘటన వరంగల్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

కొద్ది రోజుల క్రితం వరంగల్ ఆర్టీఏ కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించి, అవినీతికి సంబంధించిన కొన్ని అంశాలను గుర్తించారు. ఈ తనిఖీల గురించి తెలుసుకున్న కేటుగాళ్లు.. హలో నేను ఏసీబీ డిఎస్పి ని మాట్లాడుతున్నా. మీరు లంచం బాగా తీసుకుంటు న్నరట మీ మీద మాకు ఫిర్యాదు వచ్చింది సెటిల్మెంట్ చేసుకోండి అర్జెంటుగా డబ్బులు ఆన్లైన్లో అకౌంట్ కు పంపించండి అంటూ ఓ అగంతకుడు వరంగల్ జిల్లాలో ఇద్దరు అధికారు లకు ఫోన్లు చేశాడు.

అవినీతి కేసులో అరెస్టు కాకుండా ఉండాలంటే.. తాము అడిగినంత డబ్బు చెల్లించాలని ఆర్టీఏ అధికా రులను బెదిరించారు. ఆందోళన చెందిన ఆర్టీఏ అధికారులు .. దుండగు లకు దశలవారీగా రూ.10. 20 లక్షలు చెల్లించారు. దుండగులతో ఫోన్‌లో మాట్లాడుతున్న క్రమంలో ఒక ఆర్టీఏ అధికారికి అనుమానం వచ్చింది.

దీంతో వారు నేరుగా అసలు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ డీఎస్పీ వెంటనే దీనిపై విచారణకు ఆదేశించారు. ఏసీబీ అధికారులు చేసిన విచారణ ద్వారా.. తాము నకిలీ అధికారుల బారిన పడి మోసపోయామని




సదరు ఆర్టీఏ అధికారులు గ్రహించారు. అనంతరం మోసగాళ్లపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఈ తరహా మోసాలు కేవలం ఆర్టీఏ అధికారులకే పరిమి తం కాలేదు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఆధునిక సాంకేతి కతను ఉపయోగించి ఉద్యోగులను, సామాన్య ప్రజలను మోసం చేస్తున్నా రు. ఉన్నతాధికారులు లేదా మంత్రుల వాయిస్‌ను ఏఐ ద్వారా సృష్టించి అత్యవ సరంగా డబ్బులు అడుగుతున్నారు.

బ్యాంక్ ఉద్యోగులు లేదా టెలికాం ఆపరేటర్లమని చెప్పి కేవైసీ అప్‌డేట్ పేరుతో ఓటీపీలు అడిగి ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, సాధారణ ప్రజలు మోసపోకుండా ఉండాలంటే జాగ్రత్తలు తప్పనిసరి అని అధికారు లు చెబుతున్నారు.

ఏసీబీ, పోలీస్ లేదా ఆదాయపు పన్ను శాఖ ఐటీ వంటి అధికారిక ఏజెన్సీల నుంచి ఫోన్ కాల్ వచ్చినట్లయితే ముందుగా ఆ అధికారి వివరాలు తీసుకొని ఆ శాఖ అధికారిక కార్యాలయాన్ని సంప్రదించి ధృవీకరించుకోవాలి. అధికారిక విచారణలు లేదా ప్రభుత్వ లావాదేవీల కోసం అధికారులు ఎప్పుడూ ఫోన్ ద్వారా డబ్బును లేదా వ్యక్తిగత బ్యాంక్ ఖాతాకు బదిలీ చేయమని అడగరు.

డబ్బు అడిగితే అది మోసమేనని అనుమానిం చాలి. ఫోన్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీ లేదా ఆధార్ నంబర్‌ను చెప్పవద్దు. ఏదైనా కాల్ లేదా మెసేజ్ అనుమానాస్పదంగా అనిపిస్తే.. వెంటనే స్థానిక పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు ఫిర్యాదు చెయ్యండి.

# బాలిక అత్యాచార నిందితుడు చెరువులో దూకి ఆత్మహత్య?

కాకినాడ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్23

కాకినాడ జిల్లా లోని తుని లో బాలికపై అత్యాచార యత్నం చేసిన నిందితుడు తాటిక నారాయణరావు, బుధవారం మధ్యాహ్నం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసు కస్టడీలోనే నిందితు డు నారాయణ ప్రాణాలు తీసుకున్నాడు. మెజిస్ట్రేట్ ముందు నారాయణరావు ను హాజరుపర్చడానికి తీసుకెళ్తుండగా టాయిలెట్ వస్తుందని చెప్పి పోలీసు వాహనం నుంచి కిందికి దిగిన నారాయణరావు తప్పించుకొని సమీపంలో ఉన్న తుని కోమటి చెరువు లో దూకాడు. నిందితుడి కోసం గజ ఈత గాళ్లతో పోలీసుల గాలింపు చేపట్టారు. సంఘటనా స్థలాన్ని డిఎస్పీ శ్రీహరిరాజు పరిశీలిస్తున్నారు. జగన్నాథగిరి గురుకుల బాలికల పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న బాలికకు తాను తాతయ్య వరుస అవుతానంటూ మాయమాటలు చెప్పి.. ఆ బాలికను స్కూల్ నుండి స్కూటిపై ఓ నిర్మానుష ప్రాంతానికి తీసుకెళ్లాడు అయితే నారాయణరావుకు తెలియకుండా ఓ వ్యక్తి అతన్ని ఫాలో అవుతూ వీడియో తీశాడు. దీంతో ఇంతంటి దారుణ మైన ఘటన వెలుగులోకి వచ్చింది. వీడియో తీస్తూ ఉండగా బాలిక దుస్తులు వేసుకుంటూ ఉండగా ఆ బాలికను ఏం చేశావ్ అంటూ టీడీపీ నేతను వీడియో తీస్తున్న వ్యక్తి ప్రశ్నించాడు. సమాధానం చెప్పకుండా ఏం చేస్తావో చేసుకో అంటూ ఆ బాలిక ను బైక్ పై ఎక్కించుకుని పరారయ్యాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో పోలీసులు రంగంలోకి దిగారు. కేసు నమోదు చేసుకుని దర్యా ప్తు చేపట్టారు గురుకుల పాఠశాల




సిబ్బంది, తల్లిదండ్రులను పిలిపించి విచారణ చేపట్టారు. అయితే నారాయణరావు ఇప్పటికే నాలుగైదు సార్లు బాలికను బంధువులంటూ బయటికి తీసుకెళ్లడని హాస్టల్ వర్గాలు విచారణలో వెల్లడించాయి.